జన హోరు.. నినాదాల జోరు

● అట్టహాసంగా మంత్రి సురేష్ నామినేషన్ కార్యక్రమం



మంత్రి సురేష్ ర్యాలీలో పాల్గొన్న చెవిరెడ్డి


బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్, పక్కన ఎమ్మెల్సీ పోతుల సునీత

సింగరాయకొండ (మర్రిపూడి): వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ నామినేషన్ కార్యక్రమం జన సునామి మధ్య అత్యంత కోలాహలంగా జరిగింది. సింగరాయకొండ మండల కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద సర్వమత ప్రార్థనలు చేసిన తరువాత మంత్రి సురేష్ నామినేషన్ కార్యక్రమానికి సుమారు 10 గంటల సమయంలో పార్టీ కార్యాలయానికి వచ్చారు. అక్కడ మహిళలు గుమ్మడికాయలతో దిష్టితీసి, హారతులు ఇవ్వడంతో మంత్రి సురేష్ ప్రచార రథం ఎక్కి ర్యాలీని ప్రారంభించారు. నాలుగు వాయిద్య బృందాల వారు ముందు భాగంలో ఉండగా.. ర్యాలీ వెనుక భాగంలో కార్లు, ఆటోలు భారీగా తరలిరావటంతో రోడ్లన్నీ వైఎస్సార్ సీపీ జెండాలతో నిండిపోయాయి. ఈ సందర్భంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఎండవేడిమి తట్టుకునేందుకు మజ్జిగ, వాటర్ ప్యాకెట్లు ఏర్పాటు చేశారు. ర్యాలీ జాతీయరహదారి మీదుగా జరుగుమల్లి మండలం వావిలేటిపాడు అడ్డరోడ్డు దగ్గరకు చేరుకోగానే పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రి సురేష్‌కు అపూర్వ స్వాగతం పలికారు. ఆ సమయంలో ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి ర్యాలీలో కలిసి పాల్గొనగా వీరికి భారీ క్రేన్ సాయంతో గజమాల వేసి అభిమానాన్ని చాటుకున్నారు. తరువాత ర్యాలీ టంగుటూరు మండల కేంద్రంలోని బొమ్మల సెంటర్‌కు చేరుకుని అక్కడి నాయకుల విగ్రహాలకు పూలమాల వేసిన తరువాత చెవిరెడ్డి భాస్కరరెడ్డి ర్యాలీ నుంచి వేరే కార్యక్రమానికి వెళ్లిపోయారు. తరువాత మంత్రి ఆధ్వర్యంలో ర్యాలీ ప్రారంభం కాగా మంత్రి సురేష్‌కు అడుగడుగునా ప్రజలు, మహిళలు బ్రహ్మరథం పట్టారు. ఎండతీవ్రతను లెక్కచేయకుండా పార్టీ శ్రేణులు కదం తొక్కి జనసునామిని సృష్టించారు. సుమారు 5 గంటల పాటు కె. ఉప్పలపాడు మీదుగా సాగిన యాత్ర 2.25 గంటలకు కొండపి తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేసి తరువాత బహిరంగ సభలో పాల్గొని అనంతరం చివరగా జాళ్లపాలెం గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి నామినేషన్ కార్యక్రమం ముగించారు. ఈ జనసునామీతో ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెత్తడం ఖాయమని గెలుపు లాంఛనమేనని అన్ని వర్గాల ప్రజలు చర్చించుకోవటం విశేషం.

వైఎస్సార్ సీపీలోకి చంద్ర

కొండపి (మర్రిపూడి): కొండపిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామినేషన్ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో కొండపి మండల సీనియర్ నాయకుడు బొక్కిసం సుబ్బారావు ఆధ్వర్యంలో నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సమక్షంలో కట్టవారిపాలెం టీడీపీ నాయకుడు కోటపాటి చంద్ర వైఎస్సార్ సీపీలో చేరారు. వైస్ ఎంపీపీ కోటరాజు, చింతల వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

దారులన్నీ కొండపి వైపే!

జరుగుమల్లి: రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజక వర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఆదిమూలపు సురేష్ నామినేష ప్రక్రియకు జరుగుమల్లి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు కొండపికి భారీగా తరలివెళ్లారు. వావిలేటిపాడు అడ్డ రోడ్డు వద్ద మంత్రి సురేష్, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డికి భారీ గజమాలతో స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్ఛరణలతో, మేళతాళాలతో, పుష్పగుచ్ఛాలు ఇచ్చి జరుగుమల్లి నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం కొండపి తహసీల్దార్ కార్యలయం వద్ద నామినేషన్‌కు హాజరయ్యారు. వైఎస్సార్ సీపీ నాయకులు పిన్నిక శ్రీనివాసరావు, బత్తిన మనోహర్, తాటికొండ రామచంద్రరావు, దగ్గుమాటి బూసిరెడ్డి, చుండి శ్రీనివాసరావు, చుండూరి సురేష్, జరుగుమల్లి సర్పంచి కసుకుర్తి పున్నారావు, దుంపా అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

మర్రిపూడి: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కొండపిలో సోమవారం నామినేషన్ దాఖలు చేయడంతో మండలంలోని 21 పంచాయతీల పరిధిలోని వైఎస్సార్ సీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. దాదాపు 6 వేల మంది కార్యకర్తలు, అభిమానులను సమీకరించారు. వివిధ వాహనాల్లో జెండాలు చేతబూని జై జగన్, ఆదిమూలపు సురేష్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు ఇచ్చుకుంటూ నామినేషన్‌కు బయలు దేరి తన అభిమానాన్ని చాటారు. ఎండని సైతం లెక్కచేయక ద్విచక్రవాహనాల్లో నామినేషన్ ప్రక్రియలో పాల్గొనడం విశేషం.


నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలివెళ్తున్న జనం


మర్రిపూడి మండలం నుంచి నామినేషన్‌కు బయలుదేరిన వైఎస్సార్ సీపీ శ్రేణులు


జరుగుమల్లి: నామినేషన్‌కు నాయకులు సిద్ధం


వావిలేటిపాడు వద్ద గజమాలతో స్వాగతం


నామినేషన్ కార్యక్రమానికి తరలుతున్న వికలాంగుడు

అధికారుల ద్వంద్వ నీతి

● ఎన్నికల నిబంధనలు సురేష్‌కేనా, స్వామికి వర్తించవా ?


టంగుటూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిఘా కార్లు

టంగుటూరు: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ నామినేషన్ కార్యక్రమం జన సందోహం మధ్య సోమవారం అట్టహాసంగా జరిగింది. అయితే ఎన్నిక స్క్వాడ్ అధికారుల అత్యుత్సాహంగా కనిపించారు. ఎన్నికల అధికారులు అడుగు అడుగునా కార్లకు సైతం నిఘా కెమెరాలు ఏర్పాటు చేసి హల్ చల్ చేశారు. టంగుటూరు తహసీల్దార్ కార్యాలయం నుంచి కొండపి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రత్యేక నిఘా పెట్టారు. అయితే ఈ నెల 19న స్థానిక టీడీపీ శాసన సభ్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి కూడా కొండపిలో టీడీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖల చేశారు. కానీ ఆ సమయంలో మాత్రం తూతూ మంత్రంగా నిఘా పెట్టారు.ఎన్నికల నిబంధనలు మంత్రి ఆదిమూలపు సురేష్‌కు వర్తింపజేస్తే.. స్వామికి వర్తించవా అని ప్రజలు కార్యకర్తలు, నేతలు అసహనం వ్యక్తం చేశారు.


టంగుటూరులో నిఘా కెమెరా కారు

ప్రభుత్వ పాఠశాలల విజయభేరి


ఎం. మహాలక్ష్మి (579)


కొత్తపల్లి కీర్తన (581)


గడ్డమడుగు చంద్రిక (580)


చిర్రా రమ్య (569)


రావూరి అర్చన (575)


ఎన్. ప్రత్యూష (582)


యు. నాగ వెంకట సాయి (584)


చిడిపోతు అమృత (583)


పి.కేశవమోక్షిత (577)


మూలె ఆదిత్య (560)


కె.జోత్స్నాదేవి (579)


జీవీ ప్రసన్న (552)


శశిరేఖ (566)


జి.అశ్రిత (578)


శ్రీవర్షిత (561)

జరుగుమల్లి: ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు సత్తా చాటారు. కామేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన్నం స్వాతి 579, గడ్డమడుగు చంద్రిక 580 సాధించారు. సహస్ర ఉన్నత పాఠశాల కు చెందిన కొత్తపల్లి కీర్తన 581, పాతూరి సాకేష్ 572, ఎండ్లూరి దుర్గా భవాని 566 మార్కులు సాధించారు. జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఎం. మహాలక్ష్మి 579 మార్కులు, య.న్ హాసిని 562, పచ్చవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి జి. భవ్యశ్రీ 576 మార్కులు, కీర్తి 576 మార్కులు సాధించారు. కె.బిట్రగుంట లోని కేజీబీవీ నుంచి పి. స్నేహస్మృతి 554, కుమ్మా దీప్తి 546, చిరికూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి కె. పూర్ణచంద్రరావు 558 మార్కులు, డి. హిమప్రియ 546 సాధించారు. ఎంఈఓ బత్తుల నాగేంద్ర వదన్, జరుగుమల్లి హెచ్ ఎం ఎం. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు యస్. శ్రీనివాసరావు, హెచ్‌ఎం అభినందించారు.

మర్రిపూడి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నంగునూరి ప్రత్యూష 582 మార్కులు, కాకర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన రావూరి అర్చన 575 మార్కులు సాధించారు. ఇదే పాఠశాలకు చెందిన చిర్రా రమ్య 569 మార్కులు సాధించాడు.

టంగుటూరు: మండలంలోని ఆలకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన యు. నాగ వెంకట సాయి 584, చిడిపోతు అమృత 583 మార్కులు సాధించినట్లు ఎంఈఓ చెంచుపున్నయ్య, ఎంఈఓ- 2 బాలాజీ తెలిపారు. ప్రాధానోపాధ్యాయులు వాకా వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

కొండపి (మర్రిపూడి): కొండపిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో జి.శశిరేఖ 566, కె.ఉప్పలపాడు ప్రభుత్వ పాఠశాలలో శ్రీవర్షిత 561 మార్కులు సాధించారు. ఎంఈఓలు సురేఖ, రామారావు తెలిపారు. ప్రిన్సిపాల్ ఎస్.అరుణ, హెచ్‌ఎం సూసన్న కుమార్ అభినందించారు.

కనిగిరి రూరల్: పది పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. మండలంలోని 15 ఉన్నత పాఠశాలల్లో ఆరు పాఠశాలల విద్యార్థులు నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. ఏరువారిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన వి. మధుసూదన్‌రెడ్డి 583 మార్కులు సాధించాడు.

నూరుశాతం ఉత్తీర్ణత..

కొత్త ఏరువారిపల్లి జెడ్పీహెచ్‌ఎస్, లింగారెడ్డిపల్లి, కంచర్లవారిపల్లి, గురువాజీపేట, పాతపాడు, ఎల్‌ఎంకే హైస్కూల్ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించారు, ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవి కనిగిరి, తాళ్లూరు ఉన్నత పాఠశాలల్లో 94 శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించారు.

ఏరువారిపల్లిలో విద్యార్థులకు అభినందన..

కొత్త ఏరువారిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు 42 మంది పరీక్షకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలో వి.మధుసూదన్‌రెడ్డి 583 మార్కులు సాధించాడు. అదే విధంగా బి.వెంకటేశ్వరరెడ్డి 577, రీతిక 576 మార్కులు సాధించినట్లు హెచ్‌ఎం మాహబూబ్ ముంతాజ్ తెలిపారు. 21 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. ప్రతిభ చాటిన విద్యార్థులను పాఠశాల హెచ్‌ఎం మహబూబ్ ముంతాజ్, విశ్రాంత ఎంఈఓ వి.నాగిరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు. మోడల్ స్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో 84 మందికి 79 మంది ఉత్తీర్ణులైయ్యారు. 94.05 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో వీ మనోహ్మన్ 579మార్కులు సాధించాడు.


ఏరువారిపల్లి పాఠశాలలో విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం మహబూబ్ ముంతాజ్

పామూరు: పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. మండలంలోని కంబాలదిన్నె, బొట్లగూడూరు పాఠశాల విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించారు. మొత్తం 422 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 380మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇంగ్లీష్ మీడియంలో పామూరు ప్రభుత్వ ఉన్నతపాఠశాలకు చెందిన జి.ఆశ్రిత 578, బొట్లగూడూరు జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన పి.కేశవమోక్షిత 577, తెలుగుమీడియంలో లక్ష్మీనరసాపురం జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన మూలె ఆదిత్య 560 మార్కులు సాధించారు. విద్యార్థులను ఎంఈఓ గరికపాటి కరుణకుమారి, సీపీ సీహెచ్.జయరామిరెడ్డి, హెచ్‌ఎం అభినందించారు.

పీసీపల్లి: పదో తరగతి ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. మండలంలోని గుంటుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బి.షణ్ముఖ రెడ్డి 586, విరిగినేని లీలావర్ధిని 575, హనుమంతు మహేంద్ర 569 మార్కులు సాధించారు. కస్తూర్బా పాఠశాలకు చెందిన 574, మాళవిక 573, స్పందన 567 మార్కులు సాధించారు. గుంటుపల్లి పాఠశాల నుంచి 52 మంది పరీక్ష రాయగా అందరూ సాధించారు. వీరిలో 32 మందికి 500 పైగా మార్కులు సాధించారు.

సీఎస్‌పురం(పామూరు): పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. మండలంలో కేజీబీవి, 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, పెదరాజుపాలెం, అరివేముల జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలల విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధించారు. మొత్తం 353 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 325 మంది ఉత్తీర్ణత సాధించారు. సీఎస్‌పురంలో జెడ్పీహెచ్‌ఎస్‌లో 107 మందికి 97 మంది ఉత్తీర్ణత సాధించారు. తిమ్మరాజు జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని కె.జ్యోత్స్నతేజ 579, తెలుగు మీడియంలో సి.నాగులవరం జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని జీవీ ప్రసన్న 552 మార్కులు సాధించారు. సత్తా చాటిన విద్యార్థులను ఎంఈఓ జె.ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి, హెచ్‌ఎంలు అభినందించారు.

వెలిగండ్ల: పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. మండలంలో 98 శాతం ఉత్తీర్ణతా శాతం సాధించారు. మండలం నుంచి 411 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 404 మంది ఉత్తీర్ణత సాధించారు. మొగుళ్లూరు జెడ్పీ పాఠశాలకు చెందిన పి.స్నేహ 585, మొగుళ్లూరు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన వీరవెంకటసాయి 583, మొగళ్లూరు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన సీహెచ్ తేజశ్రీ, వెలిగండ్ల జెడ్పీ హైస్కూల్‌కు చెందిన మేరిజాస్విన్ 580 మార్కులు సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంఈఓలు దాసుప్రసాద్, దేవిరెడ్డి రామిరెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

సింగరాయకొండ(మర్రిపూడి): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు చెందిన ఎం. హాసిని 576, జె.అలేఖ్య 567, ఏంజెల్ స్ఫూర్తిత 566 సాధించినట్లు ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు. పాతసింగరాయకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కత్తి కిరణ్ 539, ఆర్.రేవతి 520 సాధించారు. ఊళ్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కరాటే మణితేజ 585, అరవ అక్షయ 559 మార్కులు, పిట్టా తేజోర్మయి 514 మార్కులు సాధించారు. పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జి. గాయత్రి 554, పి. మేఘన 516, కె. దీక్షిత 509 సాధించారు. మూలగుంటపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎం. ఏసుపాదం 564, టి. వెంకటేశ్వర్లు 542, పి .దినేష్ 517 సాధించారు. అలాగే షేక్ అఫ్రిన్ 575, వి. కీర్తన 566, కేవీ ఆకాంక్ష 555 మార్కులు సాధించారు.

హనుమంతునిపాడు: పదో తరగతి పరీక్షల్లో పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ఎంఈఓ జి.పెద్దిరాజు తెలిపారు. మండలం నుంచి 293 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 291 మంది ఉత్తీర్ణత సాధించారు. మహ్మదాపురం జిల్లా పరిషత్ హైస్కూల్, హనుమంతునిపాడు, నందనవనం, చిన్నముప్పళ్లపాడు, సీతారాంపురం పెద్దగొల్లపల్లి, వెంకటరెడ్డి ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. మహ్మదాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి నసవం బ్లెసీ 586 మార్కులు సాధించింది. చిన్నముప్పళ్లపాడు నుంచి ఎస్ నరసింహారెడ్డి 571 మార్కులు, సీతారాంపురం జిల్లా పరిషత్ స్కూల్ నుంచి స్రవంతి 569 మార్కులు సాధించారు.


మైథిలి (574)


ఎం మాళవిక (573)


స్పందన (567)

కనిగిరిలో మూడు నామినేషన్లు దాఖలు


నామినేషన్ పత్రాలను దాఖలు చేస్తున్న డాక్టర్ దద్దాల నారాయణ

కనిగిరి రూరల్: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా సోమవారం కనిగిరిలో మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా దద్దాల నారాయణ యాదవ్ ఒక సెట్ నామినేషన్‌ను దాఖలు చేశారు. ఈ మేరకు నామినేషన్ పత్రాలను ఆర్డీఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పాలపర్తి జాన్ ఇర్వీన్ కు అందచేశారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ ప్రకాశం, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డిలున్నారు.

టీడీపీ తరపున రెండు సెట్లు దాఖలు

టీడీపీ పార్టీ తరపున రెండు నామినేషన్లను సోమవారం దాఖలు చేశారు. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి టీడీపీ అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్‌ను, యరమారెడ్డి విజయలక్ష్మి ఒక సెట్ నామినేషన్‌ను దాఖలు చేశారు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.జాన్ ఇర్వీన్‌కు అందచేశారు. కార్యక్రమంలో ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సతీమణి డాక్టర్ కవిత, కుందురు తిరుపతిరెడ్డి ఉన్నారు.

ఎరువులు అందజేత

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని కదిరి బాబూరావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు మొక్కల ఎదుగుదలకు వినియోగించే ఎరువులను నూతనంగా రూపొందించారు. కోవిలంపాడులో సర్పంచ్, వైఎస్సార్ సీపీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.ఖాదర్‌బీబుజ్జికి విద్యార్థులు తాము తయారుచేసిన ఎరువులను అందజేశారు.

సీఎం జగన్‌ను కలిసిన కదిరి బాబురావు



కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు సోమవారం కలిశారు. విశాఖపట్నం వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొత్సా ఝాన్సీ నామినేషన్ కార్యక్రమంలో కదిరి బాబురావు పాల్గొన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి, మంత్రి బొత్సా సత్యన్నారాయణలతో పాటు మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, కదిరి బాలకృష్ణా తదితరులున్నారు.

25న దద్దాల నారాయణ నామినేషన్

కనిగిరి రూరల్: మనమంతా సమిష్టి ప్రణాళికతో పనిచేసి, కనిగిరి కొండపై మళ్లీ వైఎస్సార్ సీపీ జెండా ఎగురేద్దాం అని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ చింతంగుంట్ల సాల్మన్ రాజు అన్నారు. స్థానిక ఎంజీఆర్ కళ్యాణ మండపంలో పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో సమావేశం చింతం శ్రీను, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, డాక్టర్ రసూల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ 25న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ భారిగా నామినేషన్‌ను దాఖలు చేస్తున్నట్లు తెలిపారు. నామినేషన్ ర్యాలీలో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

వరిగడ్డి వామి దగ్ధం

పీసీపల్లి: విద్యుత్ తీగలు తగిలి వరిగడ్డి వామి దగ్ధమైన టన సోమవారం జరిగింది. వివరాల్లోకి వెళితే..నేరేడుపల్లికి చెందిన చాగంరెడ్డి అయ్యలరెడ్డి కావలి నుంచి నేరేడుపల్లికి ట్రాక్టర్ మీద వరిగడ్డిని తీసుకొస్తున్నారు. నేరేడుపల్లి గ్రామసమీపంలో విద్యుత్ తీగలు గడ్డికి తగిలి మంటలంటుకున్నాయి. గమనించిన యజమాని ట్రాక్టర్ ట్రాలీని వదిలేయడంతో పెను ప్రమాదం తప్పించింది. దాదాపు రూ. 50 వేలు విలువ చేసే వరిగడ్డి దగ్ధమైనట్లు యజమాని వాపోయాడు.

వైఎస్సార్ సీపీలోకి 31 కుటుంబాలు


పూలికుంట్లలో పార్టీలోకి ఆహ్వానిస్తున్న దద్దాల నారాయణ యాదవ్

వెలిగండ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సస్యశ్యామలమైందని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మండలంలోని పూలికుంట్లలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్ సమక్షంలో 31 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. జి స్వాతి, కేశరపు ఆదెమ్మ, జె లక్ష్మీదేవి, జొన్నలగడ్డ జయమ్మ, వేశపోగు మార్తమ్మ, జంద్రపల్లి రోశమ్మ, ఎల్ పెద్దక్క, ఎన్ ఎలిజబెత్, జొన్నలగడ్డ అన్నమ్మ, పి.మార్తమ్మ, జుటికె చిన్న, ఇమ్మానియేలు, జక్కన్నయ్య, జంద్రపల్లి జాన్సన్, జొన్నలగడ్డ లాభన్, జొన్నలగడ్డ ఇస్రాయేలు, జొన్నలగడ్డ ఇశ్రాక్, సాంసన్, యమున, ప్రశాంత్, జె.యేహాన్, రోశయ్య, చిన్న, జైపాల్, జక్రయ్యలు పార్టీలో చేరగా వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణయాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. సీఎంగా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుంటే మళ్లీ రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయన్నారు. సంక్షేమం, అభివృద్ధి యథావిధిగా కొనసాగుతాయన్నారు. జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, జేమ్స్, యెలికె రమణయ్య, శ్యామల కృష్ణారెడ్డి, టి.నాని, రవీంద్ర, గోపాల్‌రెడ్డి, యెలికె నారాయణ పాల్గొన్నారు.

కొలతల ప్రకారం పని చేయాలి

టంగుటూరు: ఉపాధి హామీ కూలీలు పని ప్రదేశంలో ఉదయం ఆరు గంటలకు చేరుకొని ఇచ్చిన కొలతల మేరకు పనిచేసి రూ. 300 కూలీ పొందాలని డ్వామా పీడీ అర్జునరావు అన్నారు. మండలంలోని వల్లూరులో ఫాం పాండ్‌లో నిర్వహిస్తున్న పనులను సోమవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతులు తమ పంట పొలాల్లో ఫాం పాండ్లు తీయించుకోవాలని సూచించారు. ఏపీడీ వెంకటస్వామి, ఏపీఓ సుభాషిణి, సిబ్బంది పాల్గొన్నారు.


వల్లూరులో మాట్లాడుతున్న డ్వామా పీడీ అర్జునరావు

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన మేడం తిరుపతిరెడ్డి, తండ్రి వెంకట సుబ్బారెడ్డి, జిల్లెలపాడు గ్రామం, కంకణంపాడు పోస్టు, వెలిగండ్ల మండలం, ప్రకాశం జిల్లా అనువారు మాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయడము ఏమనగా...

నా క్లయింట్ ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండలం, గోకులం మజరా వెలిగండ్ల గ్రామ కాపురస్తుడు 1) తాతపూడి జేసుదాసు గారి భార్య సుందరమ్మ, 2) ఈమె కుమారులు ప్రకాశం జిల్లా దోర్నాల మండలం, దోర్నాల పోస్టు మరియు గ్రామం జాన్ సుందర్‌రావు, 3) వెలిగండ్ల మండలం గోకులం మజరా వెలిగండ్ల గ్రామం శరత్ బాబు అనువారల వద్ద నుండి ఈ క్రింద పేర్కొన్న షెడ్యూలు ఆస్తిని తేది 08-08-2018న నా క్లయింట్ మరియు అతని తండ్రి గారు కలిసి ఉమ్మడిగా విక్రయించుకొని సదరు విక్రయ ప్రతిఫలంలోనికి గాను రూ.10,00,000/-లు అక్షరములా పది లక్షల రూపాయలు చెల్లించి పైవారి నుంచి స్వాధీన అగ్రిమెంటు ఖరారు పడినారు. అప్పటి నుంచి ఈ క్రింది షెడ్యూలు భూమి నా క్లయింట్ స్వాధీనములో ఉండి నిర్వివాదముగా అనుభవించుచున్నారు.

నా క్లయింట్ ప్రత్యర్థులు ఒక్కరి టి.జాన్ సుందర్‌రావు దగ్గరి నుంచి తప్పుడు రిజిష్టర్ డాక్యుమెంటు నెం.8231/2023, తేది 24-07-2023రుగా దస్తావేజు పొంది నా క్లయింట్ అనుభవాన్ని ఆటంకపరుచబోగా నా క్లయింట్ మరియు ఇతరులు కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఓఎస్ నెం.143/2024రుగా వ్యాజ్యము దావా దాఖలు చేసియున్నారు. ఈ దావాపై కోర్టులో పెండింగ్‌లోనే ఉంది. ఆ విషయం తెలుసుకొని తాతపూడి మేరి పుష్ప, భర్త దేవసహాయం అనువారు అక్రమార్జన పొందుటకై ఈ క్రింది షెడ్యూలు భూమిని ప్లాట్లుగా విభజించి అమ్ముజూపాలని ప్రయత్నించుచున్నారు. కావున పై వ్యక్తుల దగ్గర నుంచి ఎవరైననూ ప్లాట్ల రూపంలో గానీ, పొలం రూపములో గానీ పొందిన యెడల వారికి ఎటువంటి హక్కులు మరియు అధారాలు కలుగవని అవి చట్టరీత్యా అమలు పరచజాలవని అదే మాదిరిగా ఈ ప్రకటన తర్వాత కూడా ఎవరైనా అక్రమంగా ప్రవేశింపగోరు వ్యక్తులపైన నా క్లయింట్ తీసుకొను చట్టపరమైన సివిల్, క్రిమినల్ చర్యలకు పూర్తి బాధ్యులు కాగలరని ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు తెలియజేయడమైనది. పై వారి ద్వారా జరుపు షెడ్యూలు ఆస్తి సంబంధించి ఇతర లావాదేవీలు చట్టరీత్యా చెల్లవు.

షెడ్యూలు: ప్రకాశం జిల్లా, కనిగిరి సబ్ డి. వెలిగండ్ల మండలం, వెలిగండ్ల పంచాయతీ ఏరియాలో చేరిన గోకులం మజరా వెలిగండ్ల గ్రామంలో నెం.169రు పట్టాదాఖలా కొత్తమెట్ట సర్వే నెం.112/3 ను సబ్ డివిజన్ చేయగా కొత్తగా ఏర్పడిన సర్వే నెం.112/3బి యు య 12.39 సెంట్లు గల భూమిలో వ్యక్తిగ పీకు విక్రయించిన భూమికి హద్దులు: **తూర్పు:** తాతపూడి శరత్‌బాబు భూమి, **దక్షిణం:** దారంపూడి కృష్ణమూర్తి భూమి, **పడమర:** నా క్లయింట్ మరియు పోల సుబ్రమణ్యం కొనుగోలు చేసిన ఈ నెంబరులోని భూమి. **ఉత్తరం:** రోడ్డు

కనిగిరి
తేది: 20-04-2024

ఇట్లు : తమ విధేయుడు
అన్నపురెడ్డి బాలిరెడ్డి, అడ్వకేట్, MBA. L.L.B.,
వైఎస్సార్‌రోడ్డు, కనిగిరి. సెల్: 9293335550